

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు 12


## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 13): మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామంలోప్రాథమిక పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్ని నాగారం ప్రైమరీ స్కూల్లో ఫర్నిచర్ ఉండగా వాటిని ఉపయోగించకుండా పక్కనపెట్టి విద్యార్థులను నేల పై కూర్చోబెట్టడాన్ని గమనించి పాఠశాల ప్రధానోపాధ్యాయుని పై మండిపడ్డారు. స్కూల్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడారు. త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ మంచే పాండు యాదవ్, బండారు లింగంలకు ఆదేశించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించామన్నారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్,వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,మునగాపాటి నవీన్, జాన్ రెడ్డి, లింగం, మర్యాద రాఘవేందర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్,రవీందర్, ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, రాజు, శివ, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# టీచర్ కోసం... రోడ్డెక్కిన విద్యార్థులు...

- ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరికి డిప్యూటేషన్
- మా టీచర్‌ను మాకు ఇవ్వాలని విద్యార్థుల డిమాండ్
- ఎంఈవో కార్యాలయం ముందు విద్యార్థుల ధర్నా
- మండల కేంద్రంలోని షాద్‌నగర్–పరిగి రహదారిపై విద్యార్థుల రాస్తారోకో
- నిలిచిపోయిన వాహనాల రాకపోకలు
- సర్ది చెప్పిన పోలీసులు




కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు13): ముందే ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత... గదుల కొరత... ఎలాగోలా నెట్టుకోస్తుండగా...మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు ఆ పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు డిప్యూటేషన్‌పై వెళ్లారు...దీంతో చిన్నారి విద్యార్థులు మా టీచర్ మాకు కావాలంటూ బుధవారం మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకోకు దిగారు. చెర్కుపల్లి గ్రామస్థుల కథనం మేరకు... మండల పరిధిలోని చెర్కుపల్లి దళితవాడ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో 11 మంది విద్యార్థులు, 2వ తరగతిలో 11 మంది విద్యార్థులు, 3వ తరగతిలో 11 మంది విద్యార్థులు, 4వ తరగతిలో 12 మంది విద్యార్థులు, 5వ తరగతిలో ఒక విద్యార్థితో 5 తరగతుల్లో 46 మంది విద్యార్థులుండగా, వీరికి భోధించేందుకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. 5 తరగతులకు గాను పాఠశాలలో కేవలం రెండు గదులు, ఒక కార్యాలయ గది మాత్రమే ఉన్నాయి. ఒక గదిలో 1వ, 2వ తరగతి విద్యార్థులను, రెండో గదిలో 3వ, 4వ, 5వ తరగతి విద్యార్థులను కూర్చో బెట్టి విద్యాభోధన చేస్తున్నారు. మిగతా 2లో

# రెడ్ అలర్ట్ -అధికారులు అప్రమత్తం

- 72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వరదలు ప్రమాదాలు సంభవిస్తే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 79950 61192, 084162 35291కు సమాచారం అందించాలి
- కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుంది
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జైన్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 13)ః నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ ఐ సి కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. రానున్న మూడు రోజులు సెలవులు ఉన్నందున అనంతగిరి కి పర్యాటకులు ఎవ్వరు కూడా రాకుడదని, అనంతగిరి ట్రెక్కింగ్ ను మూసి వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అది కారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్భంగా తెలిపారు. మిగతా 3లో

## భారీ వర్షాల కారణంగా నేడు జిల్లా పాఠశాలలకు సెలవు

### లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు,13):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జెడ్పీ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు.గత రెండు రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాలు జలమయం కావడంతో, విద్యార్థుల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది.అలాగే, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు,అధికారులకు సూచించారు.

# ప్రమాదం అంచున ప్రయాణం

### - ఆదమరిస్తే అంతే సంగతి - ప్రధాన రహదారి కల్వర్టు పక్కన బీటీ రోడ్డు ధ్వంసం

గత కొన్ని రోజుల నుంచి బస్సు రాక దోమ మండల కేంద్రానికి నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13)ః దోమ మండల పరిధి లోని రాకొండ గేటు మూల మలుపు సమీపంలో ప్రమాదకరంగా గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. నిత్యం ఈ రోడ్డుపై వందల వాహనాలు ఇతర గ్రామాల నుంచి వెళ్తుంటారు. మిగతా 3లో

# టీచర్ కోసం... రోడ్డెక్కిన విద్యార్థులు...



**మొదటిపేజీ తరువాయి...** ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరికి డిప్యూటేషన్...





పాఠశాలలో నెలకొన్న సమస్యలతో సవాసం చేస్తూ, ఎలాగోలా నెట్టుకోస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరిని డిప్యూటేషన్‌పై పంపారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి శివారెడ్డితో పాటు సుష్మ అనే ఉపాధ్యాయురాలు పనిచేస్తుంది. బుధవారం చెర్కుపల్లి దళితవాడ ప్రాథమిక పాఠశాల నుంచి సుష్మ అనే ఉపాధ్యాయురాలు గండిపేట మండలంలోని బీదం చెరువు పాఠశాలకు డిప్యూటేషన్‌పై వెళ్లింది. పాఠశాలకు వెళ్లిన విద్యార్థులకు టీచర్ డిప్యూటేషన్‌పై వెళ్లిందనే విషయం తెలియడంతో వారిలో కొందరు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలిపారు. దీంతో కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు చెర్కుపల్లి పాఠశాలలోని 30 మంది విద్యార్థులను ఒక వాహనంలో తీసుకొని మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయానికి వచ్చి, ధర్నా చేశారు. చిన్నారి విద్యార్థులు తమ టీచర్ సుష్మను తిరిగి తమ పాఠశాలకు రప్పించాలని డిమాండ్ చేశారు. ఇంఛార్జి ఎంఈవో గాయత్రిదేవి సెలవులో ఉండడంతో, విద్యార్థులు అక్కడి నుంచి షాద్‌నగర్–పరిగి రహదారిపై రాస్తారోకోకు దిగారు. చిన్నారి విద్యార్థులు తమకు టీచర్ కావాలంటూ రోడ్డెక్కడంతో వారికి మద్దతుగా బస్టాండ్‌లో ఉన్న కొంత మంది మద్దతు పలికారు. దాదాపు గంటపాటు విద్యార్థులు రాస్తారోకో చేయడంతో, ఇటు షాద్‌నగర్ వైపు, అటు పరిగి వైపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విషయాన్ని తెలుసుకున్న ఎస్సై బాలస్వామి, పోలీసులు రాస్తారోకో చేస్తున్న విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపినాథ్ విద్యార్థులతో మాట్లాడి, ఒక ఉపాధ్యాయుడిని చెర్కుపల్లి దళితవాడ పాఠశాలకు కేటాయిస్తామని, హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో చెర్కుపల్లి మాజీ ఉప సర్పంచ్‌లు మల్లని యాదయ్య, సత్యనారాయణరెడ్డి, గ్రామస్థులుప్రేమ్‌కుమార్, ఎం కుమార్, ఎన్ రాజు, ఈ శ్రీనివాస్, ఎం శశికుమార్, యాదయ్య, కర్ణలత, సునిత, శివలీల, లక్ష్మమ్మ, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు. కొందుర్గు మండలం నుంచి బుధవారం వరకు 4 ఉపాధ్యాయలు డిప్యూటేషపై వెళ్లగా, మరో ఉపాధ్యాయుడు స్వాతంత్ర్య దినోత్సవం తరువాత వెళ్లాల్సి ఉంది. కొందుర్గు మండలం నుంచి ఏ ఒక్క ఉపాధ్యాయుడిని కూడా డిప్యూటేషన్‌పై పంపవద్దని, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈనెల 11న కొందుర్గు మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఎంఈవోకు సూచించారు. సాక్షాత్తు ఎమ్మెల్యే చెప్పిన రెండు రోజులకే ఒక ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్‌పై వెళ్లడం కోసమెరుపు.

## కైలాస మానససరోవర్ యాత్ర పూర్తి చేసిన రవి ముదిరాజ్





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13) : కైలాస మనసరోవర్ యాత్ర 2025 పూర్తి చేసుకుని తిరిగి రాష్ట్రం చేరుకున్న రవి ముదిరాజ్ మరియు గీతలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో స్థానికులు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేవలం ఇద్దరు మాత్రమే ఈ యాత్రలో పాల్గొన్నారు. అందులో ఒకరు పెద్దషాపుర్ గ్రామానికి చెందిన బండారు రవికుమార్ ముదిరాజ్ మరొకరు మియాపూర్ నివాసి గీత. ఇద్దరూ సుమారు 22 రోజులపాటు ఈ యాత్రలో పాల్గొని దిగ్విజయంగా యాత్ర పూర్తి చేశారు. ఇందుకుగాను సిక్కిం రాష్ట్ర ప్రభుత్వం వీరికి ప్రత్యేకమైన సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ పెద్దషాపూర్, శ్రీనివాస్ గౌడ్, అవినాష్ గౌడ్, సురేష్ నాయక్,చంద్రశేఖర్ యాదవ్, పవన్ పటేల్,మొహన్ నాయక్, పవన్ పటేల్,కన్నా యాదవ్,సంతోష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన బ్యాగరీ విష్ణు



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 13)ఆరోగ్యంపై అశ్రద్ధ చూపవద్దు అని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బ్యాగరి విష్ణు అన్నారు. బుధవారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి లో విష్ణు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బ్యాగరీ విష్ణు మాట్లాడుతూ కాంటినెంటల్ హాస్పిటల్ సహకారంతో వట్టినాగులపల్లి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి అనే సంకల్పంతో శిబిరాన్ని ఏర్పాటు చేశానని వెల్లడించారు. ప్రజల కూడా తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో దార వెంకటేష్, బక్కని సాయి బెంజిమెన్, చిరంజీవి, పోనయ్య ,రవీందర్, విక్రమ్, శాంసన్, తదితరులు పాల్గొనారు.

## వర్షానికి కూలిన పాత ఇంటి గోడ తప్పిన ప్రమాదం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 13) : పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న గార్లపాటి రాములు కు చెందిన పాత ఇంటి గోడ ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిని కూలిపోయింది. గోడ కూలుతున్న సమయంలో అటుగా విద్యార్థులు, ఓ మహిళ ప్రహరీ గోడ దాటుతున్నారు. వారు ఇలా వెళ్లిపోగానే గోడ కూలినట్లు ఇరుగు,పొరుగువారు చెప్పారు.దీంతో ప్రమాదం తప్పింది గత మూడు రోజులుగా రాత్రి, ఉదయం వేళల్లో కురుస్తున్న ముసురు వర్షానికి పాత ఇంటి గోడలు తడిసి కూలిపోతున్నాయని, ఇప్పటికైనా స్థానిక మున్సిపాలిటీ అధికారులు పాత ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి అవగాహన కల్పించి,సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పలువురు కోరుతున్నారు.

# వర్షాలతో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి






జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జల్ పల్లి ప్రజలకు మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కృస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన సందర్భంగా జల్ పల్లి మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేసినట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అధికారులు వార్డుల వారిగా వర్షం ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. ఉస్మాన్ నగర్, నబిల్ కాలనీ, శ్రీరామ కాలనీ వంటి ప్రాంతాలలో చెరువులు పొంగే ప్రమాదం పొంచి ఉందని, అక్కడి ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే అధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జల్ పల్లి ప్రజలు వర్షాల కారణంగా అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకి వెళ్లొద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి నెలకొంటే మున్సిపల్ అధికారులను, లేదా స్థానిక బిఆర్ఎస్ నాయకులను సంప్రదించాలని కోరారు. భారీ వర్షాల వల్ల చెరువు కాలువలు తెగిపోకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని హితవు పలికారు. ముంపు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు శానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, డిఈ ఇస్రాత్ ఆయేషా, మాజీ చైర్మన్ అహ్మద్ సాది, మాజీ వైస్ చైర్మన్ ఫరానా నాజ్, సయ్యద్ యూసుఫ్ పటేల్, మాజీ కౌన్సిలర్లు షేక్ ఫమిద అఫ్జల్, పల్లపు శంకర్, శంషుద్దీన్, యాహియా, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, ఉస్కెమూరి నిరంజన్,బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, నాగేష్ ముదిరాజ్, నవపేట్ ఆంజనేయులు, గుండు నర్సింగ్, మతిన్ పటేల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 13)నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవనాలను బ్లూ యాండర్ – ఐ ఏ హెచ్ వి ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ ఉమెన్ వాల్యూస్ అనే సంస్థ 100 గజాల స్థలంలో జి '1 నూతన భవనాలను నిర్మించారు. వారు నిర్మించిన భవనాలను బుధవారం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు చేస్తున్న సేవలను స్థానికులు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల కు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సునీల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ చుక్కయ్య గారి అనంతరెడ్డి , సుక్కయ్య గారి రాజశేఖర్ రెడ్డి , కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి శ్రేయస్సు కంటే సమాజ శ్రేయస్సే మిన్న

## దోమ మండల విద్యాధికారి వెంకట్.

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13)ః దోమ మండల పరిధిలో ని మండల ప్రజా పరిషత్ పాఠశాల లో టి వి, నీళ్లబాటిల్, నోట్ బుక్స్,టి వి , స్పోర్ట్స్ యూనిఫామ్, వాటర్ బాటిల్స్ , ప్లేట్స్ , ప్లే కిట్స్ , నోట్ బుక్స్ బహుకరణ మహోత్సవం జరిగింది. వ్యక్తి శ్రేయస్సు కంటే సమాజ శ్రేయస్సే మిన్న అని గుర్తెరిగిన మన ఐలాబాద్ తండా వాసి అయినటువంటి నేనవత్ హన్మ్య నాయక్ అల్లుడు అయినటువంటి వర్త్య సురేష్ (మమత) మన పాఠశాలకు టివి. వాటర్ బాటిల్స్, ప్లేట్స్, ప్లేకిట్స్, విద్యార్థులకు అందజేశారు. మన తండా వాసి అయినటువంటి అంగోత్ రాజు (పద్మ) విశాల హృదయం తో స్పోర్ట్స్ యూనిఫామ్ అందించారు. ఈ కార్యక్రమంలోసమయపాలనకు, క్రమశిక్షణ కు మారుపేరు అయినటువంటి అమర్నాథ్ దేశభవిశ్యత్ తరగతి గదిలో రూపు దిద్దబడుతుంది కావున విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చక్కగా విద్యను గడించాలి అని మండల విద్యాధికారి వెంకట్ కోరారు.భాషణమే భూషణంగా కలిగి వృత్తి పట్ల అంకిత భావం, నిబద్ధత కలిగి వున్న మన మండల




విద్యాధికారివెంకట్ విద్యార్థులకు , పాఠశాలకు ఎల్లవేళలా తమ సహాయసహకారాలు ప్రోత్సాహం ఉంటాయని, రేపటి పౌరుల భవితవ్యం గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపూర్ కాంప్లెక్స్, ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ , సీఆర్ పీ రఘు సింగ్, దాతలు వర్త్య సురేష్, అంగోత్ రాజు , పంచాయతీ కార్యదర్శి వెంకట్రాములు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చౌడాపూర్,మేజర్ న్యూస్( ఆగస్టు 13 ):**
వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని చౌడాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు.అత్యవసరం ఉంటే తప్ప వర్షాల సమయంలో బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని ,ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.అన్ని గ్రామాలలోని చెరువులు,కుంటలు అలుగులు పారుతున్నాయి.కావున అలుగుల దగ్గరికి చేపల వేటకు పిల్లల్ని వెళ్లనీయవద్దని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు,మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పాత మట్టి గోడల ఇండ్లలో ఎవరైనా ఉన్నట్లయితే వేరొక చోట నివాసం ఉండాలని సూచించారు. అంతేకాదు ప్రధానంగా మెరుపులు పడుతున్న



సమయంలో ఇనుప తీగలకు దూరంగా ఉండాలనీ, బట్టలు తీయడానికి పైఅంతస్థుకు వెళ్లే వారు మరింత జాగ్రత్తగా ఉండాలని,ఇనుముకు సంబంధించిన వస్తువులను తాకకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఎందుకంటే విద్యుత్ ప్రవహించే అవకాశం ఉండి తద్వారా ప్రాణాలు కోల్పోతారని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని మండల తహసిల్దార్ కార్యాలయం వారు కోరారు.

# విద్యార్థులు మార్కుల కోసం కాకుండా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

## - నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13) : విద్యార్థులు మార్కుల కోసం కాకుండా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి దివ్యానగర్ లోని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహణ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రగతి, ప్రజలు సమాజం అవసరతను తెలుసు కొని దానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు నిర్మాణాత్మకంగా పట్టుదలతో లక్ష్యం దిశగా కృషి చేసినప్పుడే భవిష్యత్తు భాగుంటుందని అన్నారు.




ఎంచుకున్న సబ్జెక్ట్ ను ఇష్టంతో చదివినప్పుడే మార్కులు, ఉద్యోగాలు అవే వస్తాయని తెలిపారు. అంతకు ముందు విద్యా సంస్థల ఛైర్మన్ సంధ్యవళి కేతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి కళాశాల యాజమా న్యంతో పాటు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాలలో నైపుణ్యత పెంపొందించే విధంగా యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కోశాధికారి డాక్టర్ స్నేహ నల్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎన్.వి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రాజశేఖర్, ఆధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):**
చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తికి జైలు పడింది. వివరాలు ఇలా ఉన్నాయి... కుల్కచర్ల మండల కేంద్రంలో రత్నమాల అనే మహిళ కిరాణ సముదాయం నడుపుతున్నారు. ఈ క్రమంలో 22వ తేది సెప్టెంబర్ 2024న గుర్తుతెలియని వ్యక్తులు సిగరెట్లు కావాలని దుకాణానికి వచ్చి ఆమే మెడలో ఉన్న బంగారు గొలుసును లాకెళ్లే ప్రయత్నం చేశారు. గొలుసు తెగి ఆమె చేతుల్లోకి వెళ్ళగా అరవడంతో అట్టి దొంగలు పారిపోయారు. ఇట్టి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి ఎండీ. జావిద్ ను కోర్టులో హాజరుపరచగా బుధవారం పరిగి జుడిషియల్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ నిందితుడికి 18 నెలల జైలు శిక్షను విధించారు.

# ప్రమాదం అంచున ప్రయాణం

మొదటిపేజీ తరువాయి...

అదేవి ధంగా విద్యార్థులు మండల కేంద్రానికి చదువుకోవటానికి వెళ్తుంటారు. తిమ్మాయిపల్లి కల్వర్టు రాకొండకు వెళ్లే మూలమలుపు దగ్గర పెద్ద గొయ్యి ఏర్పడడం వల్ల గత కొన్ని రోజుల నుంచిరాకపోకలకు అంతరాయం ఏర్పడింది.దీంతో బస్సు కూడా నిలిచిపోయిన సంఘనలు ఉన్నాయి. రోడ్డు ధ్వంసం అవ్వటం వలన బస్సు రాక నడుచుకుంటూ వెళ్లాలంటే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్డును ప్రమాదాలు జరగకముందే రోడ్డు బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణికులు వాహనదారులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్డునుమరమ్మత్తులు చేకూర్చాలని వాహనదారులు తెలియజేశారు.

# రెడ్ అలర్ట్

## అధికారులు అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున జిల్లా లో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని , ప్రజలకు , పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున (15 సెంటీ మీటర్ల )వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు .అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు.

గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. జిల్లాలో 155 సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు , అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల లో యాంటి స్నేక్ వినాన్ మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ,సిభ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో జిల్లా లో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువే ల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. 72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్ తో రెడి గా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తో సమన్వయము చేసుకుంటా మన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ - 7995061192, 08416235291 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఆర్డి ఓ వాసు చంద్ర . ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్

★ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ

మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 13): యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేష్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ నషా ముక్తి భారత్ అభియాన్ పిలుపు మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం విభాగం యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులచే మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చెయించారు. ఈ సందర్భంగా సంగి రమేశ్ మాట్లాడుతూ.. మన దేశంలో మాదకద్రవ్య నివారణచర్యలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల చేత డ్రగ్స్ నివారణ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ తాము అనుకొకుండ డ్రగ్స్ గుర్తించినచో సంబంధిత అధికారులకు సమాచారం అందిచాలని , దేశంలో మాదకద్రవ్య సమస్య నివారణ కోసం మనమందరం కృషి చేయాలని అన్నారు. సమాజంలో అందరూ సమస్యలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మాదకద్రవ్య సమస్య విముక్తి కోసం విద్యార్థులు అందరూ కృషి చేయాలని తెలిపారు. తమ వంతు కర్తవ్యం అని విద్యార్థులకు సందేశాన్ని అందించారు.ఎన్ఎస్ఎస్ పివో ఏడిసి ఇంచార్జి డాక్టర్ జాహెదా బేగం ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా




విద్యార్థులు అధ్యాపకులు అందరూ కలిసి ప్రతిజ్ఞ, నినాదాలు చేస్తూ విజయవంతంగా ప్రజల్లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కో–ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి , అకాడమిక్ కొఆర్డినేటర్ శ్రీదేవి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్,చిన్నోజి, రవళిక, కుమార్,సన్నీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జెండా ఎగురవేయాలి : నరేందర్‌రెడ్డి




మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13): ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జెండా ఎగువేయాలని మున్సిపల్ మాజీ వైస చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోది పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి జాతీయ జెండాను ఇచ్చి తమ తమ ఇంటిపైన ఎగురవేయాలని తెలపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశానికి స్వాతంత్ర్య రావాడానికి ఎంత మంది అమరులయ్యారో వారి గురించి విద్యార్థులకు తెలిపారు. ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సి మోర్చా సలహాదారి పాకనాటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, మాజీ కో అప్షన్ మెంబర్ జె.సిద్దప్ప, జిల్లా కౌన్సిల్ మెంబర్ సి. బీరప్ప, వేణు, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనితాదేవి, మణికొండ మున్సిపల్ జనరల్ సెక్రటరి జి. వినోద్, కె. శివరాంరెడ్డి, మధు ఓర్స్, రేఖ, అనంద్ రావు, ప్రధానోపాధ్యాయులు దశరథ్, ఉపాధ్యాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సాయి అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన... అందెల శ్రీరాములు



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 13):30వ డివిజన్ లో పుల్లప్ప తనయుడు సాయి కుమార్ ఇటీవల గుండె పోటు తో మరణించిన విషయం తెలిసిన వెంటనే ఆ కుటుంబ సభ్యులను బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు పరామర్శించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ లోని లక్ష్మీ దుర్గ కాలనీ వాస్తవ్యులు పుల్లప్ప కుమారుడు సాయి అనిల్ కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఇటి విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు బుధవారం ఉదయం సాయి అనిల్ నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర బీసీ మోర్చా నాయకులు మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌర మాదవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు లోకం, సందీప్, కుంటి భాస్కర్, తీగల సురేందర్ రెడ్డి, దేశపాక జగన్,ఉపాధ్యక్షులు సైదులు, ప్రధాన కార్యదర్శి కొంతం మురలీధర్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, రాజ్ కుమార్, బీజేవైఎం నాయకులు రాహుల్, భువనచందర్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

▶▶ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి

▶▶ ఆరుట్లలో చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు



మంచాల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 12): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి,సహాకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని ఆరుట్లలో ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు బోద్రమోని రజితసుధాకర్ తన ఇంటికి స్లాబ్ వేయడంతో నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హజరై నిర్మాణాలు పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... లబ్దిదారులు వేగంగా ఇండ్ల నిర్మాణాలు చేసుకుని ప్రభుత్వం విడతలవారిగా అందించే మొత్తాన్ని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి దాసరమోని రమేష్, నాయకులు మార సురేష్,అంతటి రాజు గౌడ్, తలారి కృష్ణ, భాస్కర్, చెనమోని శంకర్,చీరాల జంగయ్య, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భూమికి హద్దులు కేటాయించండి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు13) : ప్రభుత్వం కేటాయించిన బంజారా భూమిని ఆక్రమణల నుండి కాపాడి హద్దుబందులు కేటాయించాలని తెలంగాణ గిరిజన సంఘం, లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులు షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని గుండ్లకుంట శివారులో సర్వే నెంబరు 12పి నందు ఒక ఎకరా ప్రభుత్వ భూమిని 2023లో బంజారా భవన్ కోసం కేటాయించారని తెలిపారు. బంజారా భవన్ నిర్మాణానికి గాను రెండు కోట్ల రూపాయలు ఖర్చును అంచనా వేసి నిధులను కేటాయించారని, అయితే ప్రస్తుతం ఆ భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా కబ్జా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. బంజారా భవన్‌కు చెందిన భూమిని కబ్జా నుండి కాపాడి హద్దు బందులు కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శ్రీను నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్, శ్రీరామ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

–ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 13): విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సై ఖాజా మొయినుద్దీన్, రవీందర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.రమేష్‌బాబు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలన్నారు. మాదకద్రవ్యాల నివారణలో కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసనరం ఉందన్నారు. విద్యార్థులు జాగ్రత్తగా ఉండి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువతలో జాగృతి పెంపొందించడంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం మాదకద్రవ్యాలకు నో అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు13) : షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని గిరిజన గురుకుల డిగ్రీ, పీజీ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు కొనేందుకు నేడు చివరి తేదీ అని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు. ఇంటర్‌మీడియట్ పూర్తి చేసుకున్న గిరిజన విద్యార్థినులు బీకాం కంప్యూటర్ సైన్స్, బీజెడ్సీ, ఎంజెడ్సీ, ఎంపీసీఎస్, ఎంపీసీ, ఐఎంఎస్‌సీ (ఇంటిగ్రేటెడ్ పీజీ) కోర్సుల్లో చేరేందుకు నేరుగా కళాశాలను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చున్నారు. మరిన్ని వివరాల కోసం 9703441345 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# సిపిఐ మహా సభలను విజయవంతం చేయండి : గోడ పత్రికల విడుదల



కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు13): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజుల రామారంలోని మహారాజ గార్డెన్‌లో ఈ నెల 19 నుంచి 22 వరకు నిర్వహించే సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య కోరారు. బుధవారం మండల పరిధిలోని రాంచంద్రాపూర్‌లో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలకు కొందుర్గు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాగాళ్ల నర్సింహ్మా, కె వెంకటయ్య, జి చంద్రయ్య, కె బాల్‌రాజ్, జి శంకరయ్య, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షల ప్రజాధనం వృథా - కేజీ వీల్స్‌తో రోడ్లకు నష్టం

**● ట్రాక్టర్ యజమానుల నిర్లక్ష్యం - బీటీ రోడ్లు చిందరవందర**

**మేడ్చల్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 13):**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని కొనాయిపల్లి గ్రామం నుండి డబిల్‌పూర్ వెళ్లే బీటీ రహదారిపై ఒక ట్రాక్టర్ కేజీ వీల్స్‌తో ప్రయాణిస్తున్న దృశ్యం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. వ్యవసాయం అధికంగా ఉన్న ఈ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇలాంటి దృశ్యాలు తరచూ కనిపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు.వర్షాకాలంలో వ్యవసాయ పనులు పెరగడంతో, కొంతమంది ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్‌ను తొలగించకుండానే రోడ్లపైకి రావడం వల్ల రోడ్లు పగిలిపోవడం, పూత ఊడిపోవడం జరుగుతోంది. పోలీసులు అనేకసార్లు రోడ్లపై కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లు నడపరాదని హెచ్చరించినా, కొందరు యజమానులు పట్టించుకోవడం లేదు.కేజీ వీల్స్‌తో ట్రాక్టర్ రోడ్లపై నడపడం వల్ల పగుళ్లు ఏర్పడి, సాధారణంగా సంవత్సరాలు నిలబడే రోడ్లు కొద్ది నెలల్లోనే దెబ్బతింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ప్రజా ధనం వృథా కాకుండా, వ్యవసాయ పనులు చేయాల్సి వస్తే కేజీ వీల్స్‌ను ట్రాక్టర్‌పై తీసుకువెళ్లి పొలంలోనే అమర్చుకోవాలి" అని వారు సూచించారు.


కేజీ వీల్స్‌తో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్

# గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలి

**● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03):** గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆది కర్మయోగి అభియాన్ లో భాగంగా గిరిజనుల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధ్యక్షతన అనుబంధ శాఖల అధికారులతో ఓరియంటేషన్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 13 మండలాల్లోని 31 గ్రామపంచాయతీలలో గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలను అమలుపరచాలన్నారు. గ్రామాల్లో గిరిజనుల అవసరాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఇల్లు, రేషన్, ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాలకు అనుసంధాన రోడ్లు, తాగునీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా తో పాటు ఇంటర్నెట్ సదుపాయాలు కలిగించేలా అధికారులు పనిచేయాలన్నారు. గిరిజనుల ఆరోగ్య భద్రతకు గాను ఇన్సూరెన్స్ నమోదు కు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గిరిజనుల సమస్యలపై సమావేశాలు నిర్వహించి అర్జీలను స్వీకరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వర్క్ షాప్ లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డీఈవో రేణుకా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రవి, చల్మారెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు లతో అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిగి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి...

**● రికార్డులు, ఫైలు పరిశీలించిన ఎస్పీ...**


డీఎస్పీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 13):** పరిగి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి కార్యాలయం వద్ద పోలీస్ సిబ్బందిచే గౌరవవందనం స్వీకరించారు. అనంతరం డిఎస్పి కార్యాలయంలోని రికార్డులు, ముఖ్యమైన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారీ వర్షాల కారణంగా తలెత్తే ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదలు, ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితులలో ప్రజల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు తక్షణమే స్పందించి సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. క్రింది స్థాయి సిబ్బందిని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచి, క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలకు వారిని సమాయత్తం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసు ఫైళ్లను వెంటనే పూర్తి చేసి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


పోలీస్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.

# జీవన్గి గ్రామాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్...

బషీరాబాద్ ,మేజర్ న్యూస్ (ఆగస్టు 13): బషీరాబాద్ మండలం పరిధిలోని జీవన్గి గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్. తహసిల్దార్ షాహిద తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఎక్కువ శాతం వర్షపాతం నమోదు ప్రాంతాలకు సందర్శించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా భరోసా ఇస్తున్నమన్నారు.ఎక్కువ వర్షం వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వ పాఠశా లలో కమ్యూనిటీ సెంటర్లలో వసతులు ఏర్పాటు చేస్తామని అన్నారు. జీవన్గి గ్రామంలో వరద ప్రవాహం తో ఉన్న నాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ్, కుమార్. గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయకుమారి, గ్రామ పెద్దలు మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మాణిక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన నవీన ఆదర్శ విద్యార్థులు


విద్యార్థులకు ప్రశాంస పత్రాలు అందిస్తున్న కృష్ణంరాజు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13): ఇండియన్ టాలెంట్ ఓలంపియాడ్ పరీక్షలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన యశ్వంత్ స్టేట్ టాపర్‌గా నిలవగా ఎస్.వరుణ్, రిషి, లక్కీ, శ్రీచరణ్, సాహితి, విశాల, బిలాల్‌లు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు చేతుల మీదుగా మెడల్స్, ప్రశాంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన కృష్ణంరాజును పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు వేదావతి, శకుంతల, నాగేంద్రమ్మ, సునీత, మీరాజ్, ప్రభాకర్, ఆఫ్రా, నస్రీన్, కేశవులు, సంగీత, మల్లికార్జున్, మల్లీశ్వరీ, ఫాతీమా, హకీమ్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణంరాజును సన్మానిస్తున్న పాఠశాల యజమాన్యం

# ఒకే కాన్పులో రెండు లేగదూడలు జననం


ఒకే కాన్పులో జన్మించిన రెండు లేగదూడలు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):**
ఒకే కాన్పులో రెండు లేగదూడలు జన్మించిన సంఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. కుల్కచర్ల మండలం ఘణపూర్ గ్రామంలో కొండ నర్సింలు అనే రైతుకు చెందిన ఆవు ఒకే కాన్పులో రెండు లేగదూడలకు జన్మనిచ్చింది. కాగ సాదరణంగా ఆవుకు ఒక కాన్పులో ఒక్కటే లేగ దూడ జన్మించే అవకాశాలు ఉంటాయి. ఇట్టి సందర్భంతో రైతు ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి ఘటనను చూసేందుకు స్థానికులు ఆసక్తిని కనభరిచారు.

# శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాలవాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మనోహరన్న



**బషీరాబాద్ మేజర్ న్యూస్ ఆగస్టు 13):**
బషీరాబాద్ మండలం గ్రా, ఇస్మాయిల్ పూర్, నీళ్లపల్లి, జలాల్పూర్, శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాల వాల్ పోస్టర్ ను గ్రామ నాయకులతో కలిసి ఆవిష్కరించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, అయితే ఈ నెల 17 నుండి 19 మంగళవారం వరకు జాతర మహోత్సవాలు జరుగు తాయని గ్రామస్తులు తెలిపారు.

# డీ పీ ఎస్...నాదర్ గుల్లో ఘనంగా హర్ ఘర్ తిరంగా వేడుకలు

★పాఠశాలలో ప్రదర్శనలు ఉత్సాహానికి దృశ్య దృశ్యాన్ని సృష్టించారు






బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 13): 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా భారత ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నాదర్ గుల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు దేశ ఐక్యత, ధైర్యం, స్థితి, స్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే ఉపాధ్యాయులు జరిపారు. ఈ వేడుకల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించడంతో క్యాంపస్ ప్రాంగణమఅంత ప్రతిష్ట, ఐక్యత, వాతావరణాన్ని చాటి చెప్పిందినీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశ ఆత్మగౌరవాన్ని కదిలించే దేశభక్తి పాటలు, ఉత్సాహభరితమైన నృత్యాలు మరియు భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను చిత్రీకరించే ఆలోచనలను రేకెత్తించే స్కిట్‌లు చేసిన చిన్నారులను అభినందించారు. పాఠశాలను , పాఠశాల ఆవరణను త్రివర్ణ అలంకరణలతో అలంకరించారు. విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ...ఈ ప్రదర్శనల ఉత్సాహానికి సరిపోయే దృశ్య దృశ్యాన్ని విద్యార్థులు సృష్టించారనీ అన్నారు. జాతీయ జెండా ప్రాముఖ్యతను అది ప్రాతినిధ్యం వహించే స్వేచ్ఛ, ఐక్యత మరియు బాధ్యత విలువలను ప్రోత్సహించే కార్యకలాపాలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకకు యువ చైతన్యవంతమైన సీఈఓ యశస్వి మల్కా, భారతీయ జనత పార్టీ రాష్ట్ర నిర్వాహకుడు చంద్రశేఖర్ తివారీ, శ్రీరాములు యాదవ్ ప్రముఖులు హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ... విద్యార్థులు, ఉపాధ్యాయుల అంకితభావ ప్రయత్నాలను ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతరంలో దేశభక్తిని పెంపొందించడంలో ప్రాముఖ్యతను ప్రస్తావించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ సక్సేనా మాట్లాడుతూ... దేశభక్తిపై తన మాటలతో మాత్రమే కాకుండా, ప్రకృతిని రక్షించడం, గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను హృదయపూర్వకంగా గుర్తు చేస్తూ సమావేశాన్ని ప్రేరేపించారు. యువ అభ్యాసకులు తమను తాము దేశ స్వేచ్ఛ దాని సహజ వారసత్వం రెండింటికీ సంరక్షకులుగా చూడాలని ప్రోత్సహించారు. వారి దైనందిన జీవితంలో స్థిరమైన పద్ధతులను అవలంబించాలని కోరారు. ఆగస్టు 15న జరిగే గొప్ప స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సరైన స్వరాన్ని ఏర్పాటు చేస్తూ, గర్వం నిరీక్షణతో జరుపుకున్నందుకు ఆనందం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డిపిఎస్ స్కూల్ సిబ్బంది, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ జన్మదిన వేడుకలు

–పట్లోళ్ల కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, అభిమానులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 13): డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు, అభిమానులు ఆయనతో కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువతో పూలమాలలతో సత్కారించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. పిలిస్తే పలికే నాయకునిగా పేరు తెచ్చుకున్న ఆయన ఆయురారోగ్యాలతో పది కాలల పాటు ఆనందంగా జీవించేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాదించాలని పార్టీ నాయకులు, అభిమానులు వేడుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు శాలువలు, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, తులసిరాజు, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేశ్, మార్కెట్ కమిటీ



మాజీ వైస్ చైర్మెన్లు బ్యాగరి నర్సింలు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్లు గోనె కరుణకర్‌రెడ్డి, కృష్ణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు మాదవరెడ్డి, శేరి దర్శన్, మహేందర్, శంకరయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## దేశప్రధాని మోడీ దిష్టిబొమ్మను కాళ్లతో తన్నడం అహంకారం






శంషాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 13) : శంషాబాద్ మండల కేంద్రంలో మొన్న దేశ ప్రధాని నరేంద్ర మోడీపై నిరసన తెలిపే నేపథ్యంలో శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మర్యాద కోల్పోయి అహంకారంతో ప్రవర్తించిన ధోరణిని భారతీయ జనతా పార్టీ తరపున శంషాబాద్ మండల బీజేపీ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ బాల్రాజ్, మోడల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. భారతదేశ ప్రధాని పదవికే వన్నెతెచ్చిన నరేంద్ర మోడీని కన్నెత్తి చూసే అర్హత లేని నీలాంటి గల్లీ గలీజు నాయకులకు అండగా వుండే కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా పోయే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. గడ్డం శేఖర్ యాదవ్ భేషరత్తుగా శంషాబాద్ సెంటర్లో చెంపలేసుకుని ప్రధాని నరేంద్ర మోడీకి క్షమాపణలు చెప్పాలి గుంజిలు తీయాలని హెచ్చరించారు. లేదంటే బీజేపీ కార్యకర్తల సహనాన్ని అలుసుగా తీసుకోవద్దని అన్నారు. అమెరికా లాంటి అగ్రరాజ్యాలకు వనుకు పుట్టించిన మోదీని మర్యాద లేకుండా తన్నడం కండకావరం అహంకారం ఎందుకు కబర్దార్ గడ్డం శేఖర్ యాదవ్ ప్రజలకు జవాబు దారిగా వ్యవహరించాలని చిల్లరగాలలాగ ప్రవర్తించినా బీజేపీ క్షమించదని హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న విగ్నేష్‌గౌడ్

–సొంత డబ్బులతో ఎస్సీ వసతి గృహంలో మట్టి పోయించి విగ్నేష్‌గౌడ్

–వర్షాలతో జాగ్రత్తగా ఉండాలి : తహసీల్దార్ కృష్ణయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 13): ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు చేవెళ్లలోని ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణలో వర్షపు నీరు నిలిచి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యార్థులు అవస్థలు గుర్తించిన బీఆర్ఎస్ యువనాయకులు విగ్నేష్‌గౌడ్ మానవత్వం చాటుకున్నాడు. బుధవారం సొంత డబ్బులతో వసతి గృహం ఆవరణలో మట్టి పోయించి నీరు నిల్వకుండా చేయించారు. ఈసందర్భంగా విగ్నేష్‌గౌడ్ మాట్లాడుతూ.... పేద విద్యార్థుల సహాయ సహకారాలు అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం కూడా అవసరమన్నారు. సమాజ సేవ పట్ల విగ్నేష్‌గౌడ్ చూపి కర్తవ్యానికి విద్యార్థులు, అధికారులు అభినందించారు. అదేవిధంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లన్ని చిత్తడిగా, గుంతలుగా మారాయి. మరో రెండు రోజుల పాటు ఉన్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. వర్షాలకు ప్రమాదాలు జరిగితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

## రవిర్యాలలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులను డొనేట్ చేసిన నర్సింహులు గుప్త



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:13): మండల పరిధిలోని రావిర్యలా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నీల నర్సింహులు గుప్త బుదవారం నాడు స్థానిక పాఠశాలలో చదివే విద్యార్థులకు టై, బెల్టు లను డొనేట్ చేశారు. ప్రధానోపాధ్యాయులు మంజు భార్గవి సూచన మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సింహులు గుప్త విద్యార్థులకు టై బెల్టు లను డొనేట్ చేయడం జరిగింది అని ఆయన అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయు. రాలు మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు చెందిన వారికి ఇంకా ముమ్ముందు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం లాంటి కార్యక్రమాలు చేపట్ట లని అమే గ్రామస్థులు ముందుకు రావాలని అమే కోరారు. విద్యార్థులు అందరూ నీల నర్సింహులు గుప్త కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. రాములు, శివాజీ, అఫ్రిన్ బేగం, మరియు గ్రామ నాయకులు బి ఆర్ ఎస్ ఎస్ పార్టీ నాయకులు జహంగీర్, బ్యాగరి బిమయ్య, రామచంద్రయ్య, కృష్ణయ్య, చెన్నగల్ల రవి, కావాలి కృష్ణయ్య, మంగలి రమేశ్ మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెంలో బిసి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ రాఖీలు కట్టారు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:13): మండల కేంద్రము లోని అర్యా సమాజంలో బుధవారం నాడు బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నతమ్ముల్లకు రాఖీలు కట్టిన అక్కాచెల్లెళ్ళు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి రోజు నుండి ఈ రోజు వరకు గ్రామగ్రామాన అన్నతమ్ముళ్లకు రాఖీలు కట్టిన మని అమే తెలిపారు. గ్రామాలలో బి సి సేన అధ్యక్షు లు, కార్యకర్తలు అభిమానులు, ఎంతొ సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో రంగారెడ్డి జిల్లా బి సి సేన ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జువు సుధాకర్, నియోజకవర్గ కార్యదర్శి చంద్ర శేఖర్, శాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి, ఉపాధ్యక్షులు బాల్ రాజు, అజయ్, శ్రీనివాస్, చౌదరి గూడెం గ్రామ అధ్యక్షుడు పుట్టా రాజు, కే సంధ్య, వెంకటేశ్, సాగార్ బాలమని ఫరు కు నగర్ మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జక్కల జలజ, కొందుర్గ్ మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు అనిత శేకర్ గౌడ్, షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు బాగ్యా లక్ష్మి, ఫారుకు నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మీర్ పేట్ ప్రజలందరూ అలర్ట్... కమిషనర్ వాణి




బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు13): 72 గంటలు భారీ అతి భారీ వర్షాలన్నీ వాతావరణ శాఖ ఆదేశాల మేరకు మీర్ పేట్ ప్రజలందరూ ఎలాంటి అవాంచిత పరిస్థితులకు గురికాకుండా అలర్ట్ గా ఉండాలని మీర్ పేట్ కమిషనర్ వాణి సూచించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో క్షేత్ర ఉద్యోగులతో భారీ అతి భారీ వర్షాల వలన మీర్ పేట్ ప్రజలకు ఎలాంటి అవాంచిత పరిస్థితులు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొనుటకు ప్రతి అధికారికి తగు చర్యలపై విశధీకరించారు. అదేవిధంగా పట్టణ ప్రణాళిక సిబ్బంది వార్డులలో పర్యటించి, శిథిల వ్యవస్థలో ఉన్న భవనాలను గుర్తించి ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలగించాలినీ అన్నారు. ప్రతి డివిజన్లో నీటి నిలవ ఉన్నా ప్రాంతాలలో చర్యలు తీసుకోవాలి. చెత్త, చెదారం నిలువ ఉండకుండా పారిశుధ్య పనులను నిర్వహించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎ ఎం ఎస్ సం రెడ్డి నాగేంద్ర రెడ్డి, ఆర్వో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఏళ్లుగా ఎదురు చూపులు

● పరిహారం కోసం రైతుల ఆందోళన
● పరిశ్రమల కోసం భూములు ఇచ్చి పరిష్కారం కోసం ఎదురుచూపు..!

**ఘట్కేసర్,మేజర్ న్యూస్ (ఆగస్టు,13):** ఘట్కేసర్ మండలం మాదారంలో పరిశ్రమల స్థాపన కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని స్థానిక రైతులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టి, జిల్లా అదనపు కలెక్టర్‌లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డి లకి వినతిపత్రం అందజేశారు.


పరిహారం కోసం ఆందోళనలో.. బాధిత రైతులు

రైతుల పేర్కొన్న వివరాల ప్రకారం, మూడు సంవత్సరాల క్రితం మాదారంలో పరిశ్రమల కోసం 85 మంది రైతుల నుంచి 285 ఎకరాల పట్టా భూములు ఎకరానికి రూ.32.50 లక్షల చొప్పున సేకరించారు. అయితే ఇప్పటివరకు 252 ఎకరాల కు మాత్రమే నష్టపరిహారం చెల్లించగా, మిగతా 15 మంది రైతుల 33 ఎకరాలకు ఇంకా చెల్లించాల్సి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మెడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆందోళనలో రైతులు గంటసేపు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశామని ఐనా ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, అదనపు కలెక్టర్‌లు, సంబంధిత రెవెన్యూ అధికారులను కలిసి సకాలంలో చెల్లింపులు జరపాలని కోరారు.

"పరిహారం ఆలస్యమవడం వల్ల పిల్లల పెళ్లిళ్లు వాయిదా పడుతున్నాయి. అప్పులు తీర్చుకోలేక ఆర్థిక ఇబ్బందులు ముదురుతున్నాయి" అని రైతులు వేదన వ్యక్తం చేశారు.

# హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు : జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** 2012 సంవత్సరంలో వికారాబాద్‌లో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి జీవిత ఖైదు విధించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలియజేయడం జరిగింది.ఇట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

2012 సంవత్సరంలో వికారాబాద్ పట్టణంలోని బీటీఎస్ కాలనీకి చెందిన మిర్యాల భాగ్యలక్ష్మిని ఆమె భర్త మిర్యాల రాజు మరియు అతని పెదనాన్న కుమారుడు మల్లేశం కలిసి దారుణంగా హత్య చేశారు. మిర్యాల రాజు జులాయిగా తిరుగుతూ, మద్యానికి బానిసయ్యాడు. తన సొంత ఇంటిని అమ్మాలని ప్రయత్నించగా, భార్య భాగ్యలక్ష్మి పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిని అమ్మవద్దని అభ్యర్థించింది. దీంతో ఆగ్రహానికి గురైన రాజు, మల్లేశంతో కలిసి 29.05.2012న భాగ్యలక్ష్మి మెడకు కేబుల్ వైర్ చుట్టి హత్య చేశారు.ఈ ఘటనపై మృతురాలి తల్లి కుర్వ కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ లచ్చి రామ్ క్రైమ్ నంబర్ 143/2012, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు.ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విని, నిందితులు మిర్యాల రాజు, మల్లేశంలను దోషులుగా నిర్ధారించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ ఈరోజు తుది తీర్పు వెలువరించారు.ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు మరియు ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అభినందించారు. ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి లచ్చిరామ్, అప్పటి ఎస్ఐ



శ్రీనివాస్, ప్రస్తుత వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత వికారాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ భీమ్ కుమార్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్ మరియు లైజన్ ఆఫీసర్ బి. వీరన్న (ఎస్ఐ)లను ఆయన పేరు పేరునా ప్రశంసించారు. నేరస్థులకు శిక్ష పడినప్పుడు మాత్రమే న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయకేతనం ప్రపంచానికి చాటిచేప్పే విధంగా

# ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలి

**- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( ఆగస్టు 13) :

ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా సైనికుల ధీరత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని మాల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల నుండి నారపల్లి వరకు జిల్లా బిజేపి పార్టీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బుధవారం బిజేపి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు ఏనుగు సుదర్శణ్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు పి.విక్రమ్ రెడ్డిలతో కలసి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, దేశ ప్రధాని నరేంద్ర మోడి పిలువు మేరకు మన దేశ భక్తిని



తిరంగా ర్యాలీలో ఈటెల రాజేందర్.

చాటే విధంగా ప్రతి ఇంటిపై మూడు రంగుల జెండాను ఎగురవేసి జాతీ ఐక్యతను చాటిచెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గం సభ్యులు నానావత్ భిక్కు నాయక్, పార్టీ అధ్యక్షులు బస్వరాజ్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఏర్పుల మహేష్, రాంపల్లి గిరి గౌడ్, రాష్ట్ర ఓబిసి నాయకులు కాలేరు రామోజీ, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కన్వీనర్ గాలి సంపత్, మహిళా మోర్చా నాయకురాళ్ళు, పార్టీ సీనియర్లు, కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 13):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుశాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో బుధవారం రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు గొంగళ్ళ స్వామి కురుమ మనవడి వివాహానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్, బిజెపి ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరులు మధుసూదన్- ప్రజ్ఞాలను ఆశీర్వదించారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పరిగి మండల తహసీల్దార్ వెంకటేశ్వరీ...

పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 13). భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిగి మండల తహసీల్దార్ వెంకటేశ్వరీ మండల ప్రజలకు, రైతులకు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లా కలెక్టర్, వికారాబాద్ గారి ఆదేశాల మేరకు వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసినందున నేడు (గురువారం), రేపు(శుక్రవారం) వికారాబాద్ జిల్లా లో అత్యంత భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. కావునా పరిగి మండలం పరిధి లో ఉన్న రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



### హిందూ భవన్ నిర్మాణానికి కనీస

## సౌకర్యాల కల్పనకు శ్రీకారం

● మూడు కరెంట్ పోల్స్ ఏర్పాటు, రెండు రోజుల్లో బోర్ డ్రిల్లింగ్ ● ఎమ్మెల్యే సహకారం తో అన్నీ ఏర్పాట్లు ● హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి నర్సిములు వెల్లడి


కరెంట్ పోల్స్ వేస్తున్న దృశ్యం

**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 13)**తాండూరు పట్టణ సమీపంలోని హిందూ భవన్ నిర్మాణానికి కనీససౌకర్యాలకల్పనకు శ్రీకారం చుట్టారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహాయ సహకారంతో అన్నీ పనులు చక చక్యంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం నాడు రెండు కరెంట్ పోల్స్ ను ఏర్పాటు చేశారు. మరో రెండు రోజుల్లో బోర్ వెల్‌ను డ్రిల్లింగ్ చేయనున్నట్లు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి నర్సిములు పేర్కొన్నారు ఈ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పెద్ద మొత్తంలో నిధులు కూడా మంజూరు చేసిన విషయం తెలిసిందే.

## ఆరు సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేయని

# 4 పార్టీలకు షోకాజ్ నోటీసులు

### 25నాటికి సమాధానం ఇవ్వకపోతే రిజిస్ట్రేషన్ రద్దు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఆగస్టు,13):** గత ఆరు సంవత్సరాలుగా లోక్ సభ, రాష్ట్ర శాసనసభ లేదా ఉప ఎన్నికల్లో ఒక్క అభ్యర్థినీ నిలబెట్టని నాలుగు రాజకీయ పార్టీలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఎలక్షన్ కమిషన్ రికార్డుల ప్రకారం "ఆల్ ఇండియా బి.సి. ఓ.బి.సి. పార్టీ", "నవ భారత్ నేషనల్ పార్టీ", "తెలంగాణ ప్రగతి సమితి", మరియు "తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ" 2019 నుండి ఇప్పటివరకు ఎలాంటి ఎన్నికల్లోనూ పాల్గొనలేదని గుర్తించారు.
దీంతో, ఎన్నికల సంఘం తన అధికారాలను వినియోగిస్తూ ఈ నాలుగు పార్టీలను రిజిస్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పార్టీల జాబితా నుండి తొలగించనున్నట్లు ప్రతిపాదించింది. దీనికి సంబంధించి పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తేది: 25.08.2025 నాటికి అఫిడవిట్‌తో పాటు అవసరమైన ఆధార పత్రాలను ముఖ్య ఎన్నికల అధికారికి ప్రత్యక్షంగా సమర్పించాలని ఆదేశించారు.
"గడువులోగా సమాధానం ఇవ్వని పక్షంలో ఈ పార్టీలు ఏమీ చెప్పలేదని పరిగణించి, ఇకపై వాటిని సంప్రదించకుండా రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారు" అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి & కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# 128 మంది అభ్యర్థులకు శిక్షణ

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** జిల్లాలో రెండవ విడత లైసెన్సు సర్వే సిస్టం క్రింద ఎంపిక కాబడిన (128) మంది అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల ఆగస్టు 18 వ తేది సోమవారం నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ స్టడీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్ల తో మగ్దుల్ చిట్టంపల్లిలో గల డిపిఆర్‌సి బిల్డింగ్ కేంద్రానికి ఉదయం 10:00 గంటల వరకు చేరుకోవాలనిజిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఉద్యమ నాయకులపై ఇంకానా మీ కుట్రలు కుతంత్రాలు

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 13): మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష అరవై ఎండ్ల నిరీక్షణ మా తెలంగాణ మాగ్గావాలే అని ఊరువాడా, సబ్బండ వర్గాలను ఏకం చేసి, తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కోదండ రామ్ పై బీఆర్ఎస్ నాయకుల కుట్రలు కుతంత్రాలు ఎందుకని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటిపాండురంగారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో తెలుపుతూ... నాడు సమైక్య వాదుల కుట్రలను తిప్పి కొట్టడానికి ఉద్యమ తీవ్రతను స్వరాష్ట్ర ఆంక్షను ప్రపంచానికి చాటి చెప్పడానికి దండోరా వేసి దండును కూడగట్టి జై తెలంగాణ అంటూ పురుడుపోసుకున్నది కొదండరామ్ అని గుర్తు చేశారు. జేఏసీ చైర్మన్‌గా వారి ఆధ్వర్యంలో సకలజనుల సమ్మె, సాగరహారం లాంటి ఆందోళనలు యావత్తు ప్రపంచంలో తెలంగాణ వాదులను కదలించదన్నారు. అలాంటి ఉద్యమ కారుడయిన నికార్సయిన తెలంగాణ వాదిపై మీ అక్కసు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా పరిపాలనసాగాలని అన్నందుకు, తెలంగాణ అస్తిత్వం గొప్పగా చాటాలని అన్నందుకు ఆయనపై పగతీర్చుకున్నారని ఆరోపించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఎక్కడ ముఖ్యభూమిక పోషిస్తాడో అన్ని బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తెలంగాణ ప్రజలు హర్షించరు కప్పాటి అన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** జిల్లాలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారము స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో తేది: 18 -8-2025 నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్నిరద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా కలెక్టరేట్ కార్యాలయానికి రాకుడదని తెలిపారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి,ఆర్డిఓ వాసు చంద్ర, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల మూలంగా జీవితాలు నాశనం

- సమిష్టి కృషితో డ్రగ్ ఫ్రీ ఇండియాగా మారుద్దాం
- ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ నీతా పోలె

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు13) :** మాదక ద్రవ్యాల వాడకం మూలంగా వ్యక్తిగత జీవితాలతో పాటుగా దాని ప్రభావం సమాజంపై తీవ్రంగా ఉంటుందని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ ఎ.నీతా పోలె అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని గిరిజన సంక్షేమ డిగ్రీ, పీజీ కళాశాలలో డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేఖంగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ ఫ్రీ ఇండియా విషయంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ నీతా పోలె మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యువత ప్రమాదకర దిశగా అడుగులు వేయకుండా ఉండేందుకు అవసరమైన మార్గదర్శకాలను తెలియజేశారు.




విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న కళాశాల సిబ్బంది

ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం జరుగుతున్నాయని ఏమాత్రం అనుమానం వచ్చినా ప్రతి ఒక్కరు బాధ్యతగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి డ్రగ్స్ నిర్మూలన ఎంతో ముఖ్యమన్నారు. ఎంఓఎస్‌జెఈ శాఖ తరుపున చేపట్టిన డ్రగ్స్ వ్యతిరేఖ ఉద్యమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

# లక్షల ప్రజాధనం వృథా...

## అంగన్వాడి భవనం శిథిలావస్థ

- విద్యార్థులు లేక మూతపడ్డ ప్రభుత్వ భవనాలు నిరుపయోగం




నిరుపయోగంగా ఉన్న అంగన్ వాడి భవనం

**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్టు13):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉన్న అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకుంటోంది. ప్రజల అవసరాల కోసం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ ప్రభుత్వ భవనం, నిర్వహణ లోపంతో పాడైపోతోంది. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు విద్యార్థులు లేక మూతపడటంతో, ఆ భవనాలు ఉపయోగం లేక శిథిలావస్థలో ఉన్నాయి. సరైన పరిరక్షణ లేకపోవడం వల్ల పక్కన ఉన్న భవనాలకూ నష్టం కలుగుతోంది.ప్రజలు చెబుతున్న దాని ప్రకారం, ఈ భవనాలను అలాగే వదిలేయకుండా, ప్రత్యామ్నాయ అవసరాలకు ఉపయోగించేలా చూడాలి. ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో, ఏ శాఖకు అవసరమైతే ఆ శాఖ వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# చెత్తను శుభ్రం చేయించిన కమిషనర్ ప్రదీప్‌కుమార్...




**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్ని మట్టి, రోడ్లతో నిండిపోవడంతో ఎక్కడి చెత్త అక్కడ పెరుకపోవడంతో బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ జెసిబి సాయంతో నాలలపై చెత్తను, ఇష్టానుసారంగా ఉన్న మట్టిని తొలగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వర్షాలను దృష్టిలో పెట్టుకొని అవసరం ఉంటే తప్ప బయటికి రావోద్దన్న ఆదేశాలు జారీ చేశారు. ఈ మూడు రోజులు వర్షాలు ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

# పెద్దేముల్ మండలానికి ...
# త్వరలో గ్రామ పంచాయతీ ఆఫీసర్‌లు వచ్చేస్తున్నారు...

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 13):** గ్రామీణ ప్రాంతాలల్లో రైతులకు రెవెన్యూ పరంగా సేవలు అందించేందుకు కొత్తగా పంచాయతీ ఆఫీసర్‌లు త్వరలో వచ్చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి చేతుల మీదుగా వీరంగా ఆర్డర్ కాఫీ అందుకోబోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాలల్లో రైతులకు రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు వీఆర్వో స్థానంలో జీపీఓ వ్యస్థను తీసుకవస్తుంది. పద్రాగష్టు రోజున ముఖ్యమంత్రి చేతుల మీదుగ ఆర్డర్ కాఫీ అందుకొని, వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి బాద్యతలు చేపట్టె అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయంలో గ్రామీణ ప్రాంత రైతులకు సేవలు అందించే (వీఆర్‌వో) విల్లెజ్ రెవెన్యూ ఆఫీసర్ వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసి వారిని వైద్య, ఇరిగేషన్‌తో పాటు పలు శాఖలల్లో సర్దు బాటు చేసింది. ప్రస్తుతం వారు అక్కడనే విధులు నిర్వహిస్తున్నారు.అప్పటి నుండి గ్రామాలల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విఆర్వ్ స్థానంలో మళ్లీ జీపీఓ వ్యవస్థను తీసుకవస్తుంది.గతంలో ప్రతి గ్రామ పంచాయతికి ఓ విఆర్వ్ ఉండగా ఈ ప్రభుత్వం మండలానికి క్లష్టర్‌లుగా విభజించి క్లష్టర్‌కు జీపీఓను నియమించనుంది. ప్రస్తుతం పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం 14 మంది గ్రామ పంచాయతి ఆఫీసర్‌లను నియమించినట్లు తెలస్తుంది. 15 మంది జీపీఓల స్థానంలో 14 మందిని నియమించి క్లష్టర్‌లను తగ్గిస్థారా, లేక ఇంకో ఆఫీసర్‌ను ఏర్పాటు చేస్తారా తెలియవలసి ఉంది. ఏది ఏ మైన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలల్లో రెవెన్యూ పరమైన పేవలు అందించేందుకు త్వరలోనే ఆఫీసర్‌లు రాబోతున్నారు.

**కోత్త క్లష్టర్‌లు ఇవే ...**

పెద్దేముల్ -1 . పెద్దేముల్-2 క్లష్టర్‌లు, తట్టెపల్లి-1 , తట్టెపల్లి - 2 క్లష్టర్‌లు, మారేపల్లి క్లష్టర్. నాగులపల్లి క్లష్టర్ కింద నాగులపల్లి, గోపాల్‌పూర్, రుద్రారం. గాజీపూర్ క్లష్టర్ కింద గాజీపూర్, బుద్దారం, ఖాణాపూర్. ఇందూరు క్లష్టర్ కింద ఇందూరు, ఆత్మూర్. గోట్లపల్లి క్లష్టర్ కింద గోట్లపల్లి, హన్మాపూర్, గిర్మాపూర్. అడ్కిచెర్ల క్లష్టర్ కింద అడ్కిచెర్ల, పాషాపూర్. కందనెల్లి క్లష్టర్ ,మంబాపూర్ క్లష్టర్ ,కొండాపూర్ క్లష్టర్ కింద రెగోండి, రుక్మాపూర్, కొండాపూర్. జనగాం క్లష్టర్. మదనంతపూర్ క్లష్టర్ కింద దుగ్గాపూర్, మదనంతపూర్, మన్‌సాన్‌పల్లి గ్రామాలను క్లష్టర్‌లు నియమించడం జరిగినట్లు తెలస్తుంది.

# భారీ వర్షాలకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

● పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 13):** కురుస్తున్న భారీ వర్షాలకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. బుదవారం పెద్దేముల్ తహసీల్ధార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల నుండి భారీ వర్షాలు పడుతున్నందున పెద్దేముల్ మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైన సమస్యలు ఉంటే వెంటనే ఫోన్ చేయాలని తెలియచేశారు. పోంగుతున్న వాగుల వద్ద, చెరువులు, కుంటల వద్ద ప్రత్యేక జాగ్రతలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న ప్రాంతాలకు వెళ్ల వద్దని, ఎవరైన అక్కడికి వెళితే వారికి వెళ్లకుండా తెలియచేయాలన్నారు.వర్షాలకు ఏ మైన ఇబ్బందులు ఉంటే ఆయా గ్రామాలల్లోని రైతు వేధికలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద అవాసాలు కల్పించటం జరుగుతుందన్నారు. అత్యవసర సమయంలో తప్ప మిగిత సమయంలో ఎవరు ఇండ్ల నుండి భయటకు వెళ్లరాదని తెలియచేశారు. మరో మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రతలు తీసుకోవాలన్నారు. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఇందూరు గ్రామంలో కొంత మంది ఇండ్లలోని వర్షం నీరు చేరి ఇబ్బందులు కలిగినందున వెంటనే పీతిరి వాడుకను మళ్లీ ఇబ్బందులు రాకుండా జీసీబీల సహయంతో బాగు



చేయించడం జరిగిందన్నారు.ముఖ్యంగా పాత భవనాలు ఏ మైన ప్రమాదం ఉంటే ముందు జాగ్రతగా దూరం ఉండాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుహర్త్ శక్తి క్యాంపైన్ ద్వారా సహాయం అందజేసిన హితేషీ దత్త

**దోమ, మేజర్ న్యూస్(అగస్టు 13):** దోమ మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలోని 270 మంది బాలికలకు సుహర్త్ శక్తి క్యాంపైన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి హితేషీ దత్త ఆర్గానిక్, సహజమైన శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మెన్స్ట్రువల్ హైజీన్ (రుతుక్రమ పరిశుభ్రత)పై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు, సరదా క్విజ్ గేమ్స్ ద్వారా వారికి అవసరమైన జ్ఞానాన్ని అందించారు.శ్రీమతి హితేషీ దత్త మాట్లాడుతూ: భారతదేశంలో ఇంకా 70% మహిళలకు మెన్స్ట్రువల్ హైజీన్ అందుబాటులో లేదు. ప్లాస్టిక్ ప్యాడ్స్ వినియోగం పర్యావరణానికి మరియు మహిళల ఆరోగ్యానికి హానికరం. మా లక్ష్యం వచ్చే 3 సంవత్సరాలలో 10 లక్షల మహిళలకు సహజమైన, సురక్షితమైన ప్యాడ్స్ అందించి, పీరియడ్ పావర్టీని పూర్తిగా నిర్మూలించడం. అని పేర్కొన్నారు.ఈ



ఉద్యమంలో భాగస్వాములు కావాలనుకునే వారు 9010387852 నంబరుకు సంప్రదించవచ్చు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి విరాళాలు అందించవచ్చు అని అన్నారు. మనమంతా కలిసికట్టుగా ముందుకు వస్తే, ప్రతి బాలిక, ప్రతి మహిళ గౌరవప్రదమైన, ఆరోగ్యకరమైన రుతుక్రమాన్ని అనుభవించే సమాజాన్ని సృష్టించవచ్చు అని అన్నారు. ఈకార్యక్ర మం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్యానాయక్ రాములు, అనిత సోషల్ వర్కర్స్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషారెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో మండల బీఆర్ఎస్ నాయకులు

దోమ,మేజర్ న్యూస్ (ఆగస్టు 13): బిఆర్ఎస్ యూత్ దోమ మండల అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి నిశ్చితార్థం వేడుకల్లో దోమ మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కే. రాజిరెడ్డి,మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసునం శ్రీనివాస్ రెడ్డి, డప్పు రమేష్, మైనొద్దీన్, రిపోర్టార్ శివ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి
# పేదల పాలిట సంజీవినీ

● టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి



**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేస్తున్న.. పీసరి మహిపాల్ రెడ్డి**

**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగష్టు13):** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట సంజీవిని అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి అన్నారు. తూము కుంట మున్సిపాలిటీ దేవరయంజాల్ చెందిన దూసరి రమేష్ రూ. 1,20,000 మరియు కట్ట ముత్యం రెడ్డికి రూ. 60 వేలు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను టీపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి బుధవారం బాధితులకు అందజేశారు. **సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.....** నిరుపేదలు ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీత రామచంద్రస్వామి చైర్మన్ పెండెం లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ శంకర్ గౌడ్, తుంకుంట మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికొండ నవీన్ ముదిరాజ్, నాలిక మహేందర్,బాధితులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



**ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మాదకద్రవ్యాల నిరోధక కార్యక్రమలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో కలిసి అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజంలో అందరూ డ్రగ్స్ కి దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. తెలంగాణ నవ నిర్మాణంలో భాగంగా మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి తిరంగా ర్యాలీ



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 13):** దోమ మండల బిజెపి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవం. సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి తిరంగా ర్యాలీ దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామం నుండి మల్లేపల్లి అయినా పూర్,పాలేపల్లి, దోమ వరకు బైక్ ర్యాలీ కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల బిజెపి అధ్యక్షులు బొంగు మల్లేశం,జిల్లా అధికార ప్రతినిధి కంకల్,రవీందర్,ప్రధాన కార్యదర్శిలు దోమ నర్సింలు,పృట అశోక్ మండల ఉపాధ్యక్షుడు ఎన్ సత్యం, ఐ.శివకుమార్, నీలి శ్రీశైలం, కాశయ్య, వెంకటేష్, యువ నాయకులు శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీధర్, నర్సింలు, వెంకట్ రాములు, మైపాల్,బొంగు బాలు,తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జల్ పల్లి చెరువును పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా జల్ పల్లి పెద్ద చెరువు, బుర్హాన్ ఖాన్ ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు బుధవారం జల్ పల్లి పెద్ద చెరువు, బుర్హన్ ఖాన్ చెరువులను మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. భారీ వర్షాలు పడుతుండడంతో జల్ పల్లి పెద్ద చెరువు, బుర్హాన్ ఖాన్ చెరువులు పూర్తిగా నిండాయని, చెరువు పరిసర ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేయాలని అన్నారు. జల్ పల్లి పెద్ద చెరువు నుండి కార్గో రోడ్డులో పారుతున్న నీటికి అడ్డుకట్ట వేయాలని, చెరువు అలుగు పాత పద్ధతిలోనే కోనసాగాలని అధికారులకు సూచించారు. బుర్హాన్ ఖాన్ చెరువు సమీపంలో ఉన్న ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, అక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. వర్షాల కారణంగా చెరువుల దగ్గరకు ప్రజలను వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం చెరువు నీటిమట్టం, చెరువులోకి వస్తున్న వరద నీటిని అంచనా వేసి, చెరువు కట్ట పటిష్టతను పరీక్షించాలని మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆంగ్ల చేతిరాత ప్రావీణ్య పరీక్షల్లో లార్డ్స్ విద్యార్థులు సత్తాను చాటారు

**దస్తూరి పోటీలో లార్డ్ ఒలింపియాడ్ విద్యార్థుల ప్రతిభ**




బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 13):బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో దస్తూరి పోటీలలో ర్యాంకులు సాధించి తమ సత్తాను చాటారు. అనంతరం కాలిగ్రఫీ సంస్థ నిర్వహించిన ఆంగ్ల చేతి రాత ప్రావీణ్య పరీక్షల్లో బడంగ్ పేట్ రాఘవేందర్ కాలనీ లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి ప్రతిభ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... ఆంగ్ల భాషకు సంపూర్ణ విలువనిస్తూ, గ్లోబల్ భాష అయిన ఆంగ్లంలో గట్టి పట్టు సాధించే విధంగా శిక్షణ పొంది,చక్కని చేతి రాతతో అందరిని ఆకర్శించి, జీవితంలో ఎన్నో కీర్తి ప్రతిష్టలను సాధించాలని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులకు సర్టిఫికేట్ లను అందించి, మనస్ఫూర్తిగా అభినందించారు.

# బి గ్రేడ్ పబ్లిక్ స్కూల్ చిన్నారులు పోలీస్ సిబ్బందికి తిరంగా రాఖి

**★మీర్ పేట్ సీఐ ఎన్. శంకర్ కుమార్ నాయక్ పోలీసుల బాధ్యతలు ప్రాముఖ్యత**









బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 13): పోలీస్ విభాగంలోని నియమాలు, విధానాలు, బాధ్యతలు ప్రాముఖ్యతగా ధైర్యవంతులైన పోలీస్ సిబ్బందికి బి గ్రేడ్ స్కూల్ చిన్నారులు తిరంగా రాఖీ కట్టారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోన్ను బీ గ్రేడ్ స్కూల్ డైరెక్టర్ గుర్రాంజూడ విషాంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం గుర్తు చేస్తూ 5వ, 7వ తరగతి విద్యార్థుల చిన్నారులు మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌కి విద్యా పర్యటన చేసి తిరంగా రాఖి కట్టారు. స్కూల్ చిన్నారులు తమ కృతజ్ఞతలు వ్యక్తపరుస్తూ మన భద్రత కోసం ప్రతిరోజు కృషి చేసే ధైర్యవంతులైన పోలీస్ సిబ్బందికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రాథమిక బాధ్యతల ప్రాముఖ్యతను అలాగే సమాజంలో చట్ట అమలు విభాగం పోషించే కీలకపాత్రను పోలీస్ సిబ్బందే న్ని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శంకర్ కుమార్ నాయక్ మాట్లాడుతూ... ఉదయం దాదాపు 9 గంటల నుండి సాయంత్రం 9గంటల వరకు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూన్నా పోలీస్ సిబ్బంది కీలక పాత్ర, అదేవిధంగా నేరాలను, దోపిడీలను కట్టడి చేస్తూ ప్రజలకు శ్రేయోభిలాషిగా ఉంటూ సమాజంలో చట్ట అమలు విభాగం పోషించే కీలక పాత్ర గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు శ్రీనివాస్ రెడ్డి, నాగభూషణం, రాజశేఖర్, నితిన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, బి గ్రేడ్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దిక్కు మొక్కు లేని అభాగ్యులకు సహాయార్థం

**సంజన పుట్టినరోజు సందర్భంగా అనాథ ఆశ్రమానికి 10,000 విరాళం**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 13):భూదానయజ్ఞం కార్యక్రమంలో భాగంగా కొర్ర సంజన పుట్టినరోజు సందర్భంగా ఒక గజం భూమి కోసం రూ10,000 విరాళం అందజేశారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు ఆశ్రమ నిర్మాణానికై, గోమాతల సంరక్షణకై గోశాల నిర్మాణానికి స్వంత స్థలం కోసం భూదాన యజ్ఞం శాశ్వత సొంత స్థలం,భవన నిర్మాణం కోసం భూదానయజ్ఞం బృహత్తరమైన సేవా కార్యక్రమం అని కొనియాడారు.మానవతా హృదయులు రంగారెడ్డి జిల్లా,కడ్తాల్ మండలం,మైసిగండి నివాసులు కొర్ర శ్రీను-సునీత దంపతుల కూతురు సంజన పుట్టినరోజు సందర్భంగా ఒక గజము భూమి కోసం తమవంతు సహాయంగా రూ 10,000 ఆర్థిక సహాయం అందించి తమ సేవాతత్పరతను చాటారు. భవిష్యత్తులో కూడ తమ వంతు సహాయం ఆశ్రమానికి అందిస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆశ్రమం ఫౌండర్ గిరి మాట్లాడుతూ... ఈ భూదానయజ్ఞం కార్యక్రమంలో భాగంగా మీపుట్టినరోజులు,పెళ్ళిరోజులు ఇతర కార్యక్రమాలు ఉన్నపుడు ఒక గజం భూమి కోసం పదివేయ్యిల రూపాయల చొప్పున మీకు తోచిన సహాయన్ని అందించగలరని కోరారు. దిక్కుమొక్కు లేని ఈ అభాగ్యుల సహాయార్ధం ప్రతి ఒక్కరు సహాయం అందించాలని కోరారు.

# కొనసాగుతున్న న్యాయవాదుల క్రీడా పోటీలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 13) : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్లు సివిల్ కోర్టు న్యాయమూర్తి కాటం స్వరూప హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత తో పాటు సంపూర్ణఆరోగ్యం లభిస్తుందన్నారు ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని రాణించాలని ఆమె సూచించారు. పోటీలలోగెలుపొందిన విజేతలకు ఆగస్టు 15న బహుమతులను ప్రధానం చేయనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, సూపరిండెంట్ మురళి దర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, క్రీడా కార్యదర్శి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి మల్లేష్, న్యాయవాదులు గణేష్ గౌడ్, మల్లేష్, సంతోష్, దేవేందర్, మధు, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**-నష్టపరిహారం కోసం ఆర్డీవో వినతి పత్రం అందించి రైతులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 13): రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిలా గ్రామంలో సర్వే నెం.96లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని బుధవారం తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య మాట్లాడుతూ.... శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలోని సర్వే నెం.96లోని పేద రైతుల భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకుని హెచ్‌ఎండీఏకు అప్పగించిందని, అందులో ఖరీజు ఖాతా కల్గిన కొంతమంది రైతులకు 600గజాలు ఇచ్చారని తెలిపారు.ఖరీజ్ ఖాతా కల్గిన మిగిత 30మంది రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని, భూమి కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించి భూములకు సంబంధించిన పత్రాలు సమర్పిస్తే విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సీహెచ్.కృష్ణ, రాష్ట్ర నాయకులు నరేంద్రన్న, గువ్వల శివశంకర్, రైతులు నర్సింలు, శేమంత్, పోచమ్మ, లక్ష్మయ్య, ఆశోక్ తదితరులు ఉన్నారు.

# తిరంగా యాత్రను విజయవంతం చేయండి

కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు13): దేశ ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు ఈ నెల 14 గురువారం ఉదయం 10 గంటలకు కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించే తిరంగా యాత్రను విజయవంతం చేయాలని కొందుర్గు మండల జిజెపి అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. తిరంగా యాత్రకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు, మోధావులు, మహిళలు అధిక సంఖ్యలో హజరుకావాలని ఆయన కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు...

**• మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డి**




**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 13):** అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందచేయడం జరుగుతుందని పెద్దేముల్ మండల మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల మారేపల్లి గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద అబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డితో పాటు పంచాయతి కార్యదర్శి నర్సింహారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిసుదన్‌రెడ్డి, వీరారెడ్డితో పాటు తదితరులు పాల్గోన్నారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్‌కార్డు కూడ పంపిణి చేయాలేదన్నారు.కాంగ్రెస్‌ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే పేదలకు రేషన్‌కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను కూడ మంజురు చేయడం జరిగిందన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో ఆర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు పథకాల ను అమలు చేయడం జరుగుతుందన్నారు. మళ్లీ పదేళ్లు కాంగ్రెసః ప్రభుత్వం అధికారంలో ఉంటుం దని పలువురు నాయకులు తెలియచేశారు. వారితో పాటు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచే వరకు పోరాటాన్ని విరమించం

**• రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాదిగ**



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13): వికలాంగుల పెన్షన్ 6000లకు,చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు పెంచలన్న డిమాండ్ చేస్తూ పరిగి నియోజకవర్గ కేంద్రంలో వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సింహాగర్జన సన్నాహక సభ విజయవంతం చేయడంలో భాగంగా బుధవారం దోమ మండల పరిధిలోనిబొంపల్లి గ్రామ పెన్షన్ దారులతో యం ఆర్ పి యస్ మండల ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా యం ఆర్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ హాజరై మాట్లాడుతూ... వృద్ధులకు,వితంతులకు, వికలాంగులకు పెన్షన్లు పెరిగే విధంగా మందకృష్ణ మాదిగ అనేక ఉద్యమలు చేసారని అయన పోరాటాల వల్లనే గత ప్రభుత్వాలు పెన్షన్లు పెంచాయని ప్రస్తుతం వస్తున్న పెన్షన్లు సరిపోవడం లేదని ప్రభుత్వం వెంటనే వికలాంగులకు 6000 రూపాయలు చేయుట పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ ల్లో మందకృష్ణ మాదిగ వికలాంగులు,చేయూత పెన్షన్ దారుల సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు.అందులో బాగానే ఈనెల 16న పరిగి నియోజకవర్గ కేంద్రంలో శారద వన్ ఫంక్షన్ హాల్లో సభ నిర్వహించబోతున్నామని సభకు వికలాంగులు,చేత పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యం ఆర్ పి యస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జెల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి రుద్రారం అంజి, విఎచ్‌పి యస్ నాయకులు కే. ఆంజనేయులు, ఎం శ్రీనివాస్, బషీర్,యం ఆర్‌పియస్ నాయకులు మల్లేష్, నర్సిములు, గ్రామస్తులు ఎం రాయప్ప, షేర్ ఖాన్,ఎం నర్సిములు, ప్రవీణ్, రాములు, వెంకట య్య, సత్తయ్య, జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగు దొడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన

### ఎంపీడీవో గ్యామా, మండల విద్యాధికారి వెంకట్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో బాలుర మూత్రశాలల నిర్మాణం కోసం ఎంపీడీవో గ్యామా ఎంఈఓ వెంకట్ పాల్గొని శంకుస్థాపన చేశారు. గత కొంతకాలంగా బాలురకు మూత్రశాలలు లేక ఊరు చివరికి వెళ్ళవలసి వచ్చేది. ఈ విషయాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ దృష్టికి తీసుకెళ్లగా డిఈఓ రేణుకా దేవి ప్రత్యేక చొరవ తీసుకుని రెండు యూనిట్లు మంజూరు చేయించారు. దోమ పాఠశాలలో 400 మంది విద్యార్థులు ఉన్నారు. బాలికలకు సరిపడా మూత్ర శాలలు ఉన్నాయి. బాలురకు లేనందు న ఊరి చివరకు వెళ్ళవలసి వస్తుంది. దానివల్ల తమ చదువుకు ఇబ్బంది కలుగుతుందని దూరం వెళ్లి రావడం వల్ల పీరియడ్లు సక్రమంగా వినలేక పోతున్నామని బహిరంగ ప్రదేశాలకు వెళ్లడం వల్ల అనేక అవమానాలకు గురి అవుతున్నామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పైలెట్ ప్రాజెక్టు కింద అతి తక్కువ సమయంలో పూర్తి చేయుటకు ఆదేశించడం వల్ల తమ బాధలు దూరం అవుతాయని విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ ,అసిస్టెంట్ ఇంజనీర్ మణికుమార్, పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మల్కాపురం సునంద ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న వర్షం..

## అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు..

**• తహసీల్దార్ భరత్ కుమార్ గౌడ్**



పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13): గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ భరత్ కుమార్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. అతివేగంగా ప్రమాదపుటంచులో ప్రవహిస్తున్న వాగులు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు.చిన్నపిల్లలను బయటకు పంపిస్తే నీటి సంపులో పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులకు సూచించారు.పాడుబడ్డ, శిథిలావస్థ ఇళ్లల్లో ఉండరాదని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువులు వాగుల్లో కొట్టుకుపోయిన ఇండ్లు కూలిపోయిన ఏదైనా ప్రమాదం సంభవిస్తే పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో యువకులు బైకు రైడింగులు పొంగి పొర్లుతున్న వాగులు దాటే సాహసం చేయరాదని అన్నారు.ప్రజలు వాహనాల వాడకం తగ్గించి అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు అని సూచించారు.పొంగిపొర్లుతున్న వాహనం వాగుల దగ్గర యువకులు సహాయక చర్యలుచేపట్టాలన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** దోమ మండల పరిధిలోని గుండాల గ్రామంలో నూతనగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి , పరిగి నియోజకవర్గ ప్రజలు క్షేమంగా ఉండాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అభగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల మాజీ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జి.మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగత్ రెడ్డి, కిష్టాపూర్ కృష్ణారెడ్డి, సంతోష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీనాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిలో మహిళలు ముందు ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** స్వయం ఉపాధి లోను మహిళా మణులు ముందు ఉండాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.బుధవారం దోమ మండలపరిధిలోని బడేంపల్లి లో పేపర్ ప్లేట్స్ గ్లాసుల తయారీ మిషన్‌ను అయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా యజమానురాలు జ్యోతితో మాట్లాడారు మీరు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన సహాయం తో ప్రస్తుతం యూనిట్ మంజూరి వచ్చింది అన్ని జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక మాజీ ఎంపీటీసీ సుజనా దామోదర్ రెడ్డి, దోమమండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి,మాజీ సోసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జి.మల్లేశం,కొప్పుల కౌసిక్ రెడ్డి,బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, బీఆర్ యస్ నాయకులు శశిధర్ రెడ్డి,సంతోష్, మైనొద్దీన్, రమేష్, నర్సింలు, భోజ్య,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో మాజీ సైనికులకు

# ఘన సన్మానం - చంద్రారెడ్డి

**• హర్ గర్ తిరంగా మూడో రోజు వేడుకల్లో దేశభక్తి సందడి**



**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని జరుగుతున్న హర్ గర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా, మూడవ రోజు ప్రత్యేకంగా మాజీ సైనిక ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. దేశ రక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన వీరికి కృతజ్ఞతగా సత్కారం అందించారు. ఈ వేడుకను మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. హర్ గర్ తిరంగా నాగారం మున్సిపల్ కన్వీనర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, బీజేపీ కార్యకర్తలు, మహిళా మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి దేశభక్తి వాతావరణం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, “మాజీ సైనికులు దేశ భద్రత కోసం చేసిన త్యాగం అమూల్యం. వారి సేవలకు మనం ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. యువత దేశభక్తి స్ఫూర్తితో ముందుకు రావాలి” అని పిలుపునిచ్చారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం

- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- 'నషా ముక్త్ భారత్'లో భాగంగా

**మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** సమాజంలో మాదకద్రవ్య వ్యసనం పెద్ద సమస్యగా పరిణమించిందని, మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పిలుపునిచ్చారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'నషా ముక్త్ భారత్' అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఇందులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సంక్షేమ అధికారి శారద, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ విజయతో పాటు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ "డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం కావాలి. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా జాగ్రత్తపడాలి. మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. డ్రగ్స్ వాడే, అక్రమ రవాణా చేసే వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్‌ఫ్రీ నంబరుకు తెలియజేయాలి" అని సూచించారు.



జిల్లా అధికారులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



పాల్గొన్న అధికారులు, సిబ్బంది

# భారీ వర్షాలపై శామీర్‌పేటలో సమీక్ష
# టోల్‌ఫ్రీ 9154215668 ద్వారా ఎమర్జెన్సీ సహాయం

- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

**అన్ని విభాగాల సమన్వయం**

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 13):** రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10.30 గంటలకు శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమావేశంలో తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారులు, ఇరిగేషన్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు. వర్షాల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంత గ్రామాలు, కాలనీలలో వరద నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి మాట్లాడుతూ, "భారీ వర్షాల హెచ్చరికలతో గత వారం నుంచే పురపాలక సంఘ కార్యాలయంలో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాము. ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 9154215668 కు ఫోన్ చేయవచ్చు లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు" అని ఆమె తెలిపారు.



## మంచి భవి ష్యత్తు కొరకు ప్రతి ఒక్కరు
# దురాలవాట్లకు దూరంగా ఉండాలి

**మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి వెల్లడి**



**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 13)** మంచి భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరు దూరలవా ట్లకు దూరంగా ఉండాలి అని తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా మత్తు వదిలితేనే మంచి భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. నిషా ముక్తి భారత్ కార్యక్రమం లో భాగంగా బుధవారం నాడు తాండూరు మార్కెట్ యార్డులో అధికారులు, డైరెక్టర్స్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్బంగా చెర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, లాంటి మత్తు వ్యాసనాలకు యువత బానిసలూగా మార వద్దు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మత్తు కు దూరంగా ఉండాలి అని అన్నారు. మత్తును నియంత్రణ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, సూపర్ వైజర్ అబీబ్, వైస్ చెర్మన్ నర్సిరెడ్డితో పాటు పలువురు డైరెక్టర్స్. సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో
# విద్యార్థులకు బూట్లు అందజేత...



**బషీరాబాద్,మేజర్ న్యూస్(ఆగస్టు13):** బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 112 మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వెంకటేష్ మహారాజ్ తన సొంత డబ్బులతో విద్యార్థులకు బూట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు సాజిదా బేగం మాట్లాడుతూ ఇలాంటి మంచి సహాయాన్ని మా పాఠశాలకు అందించడం దక్కడం మాకు చాలా సంతోషం అనిపించింది. ప్రజలకు మహారాజుల కుటుంబం నుంచి ఎల్లప్పుడూ ఏదో ఒక విధంగా ప్రతి సంవత్సరం సహాయం అందిస్తారని ఆమె గుర్తు చేశారు. మనసున్న మహారాజులు మండల ప్రాంతంలో ఉండడం తనకున్న అదృష్టమని అమే అన్నారు. అనంతరం విద్యార్థులకు బోట్లు సాక్స్ తన అనుచరులతో కలిసి విద్యార్థులక అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల ఉపాధ్యాయులు తనను కోరగా వెంటనే తన స్పందించి ఈ సహాయానికి ఒప్పుకున్నానని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులకు మంచి క్రమశిక్షణ విద్యను అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మునీర్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నరేష్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
# ఇంటింటికి తీసుకువెళ్లాలి

- కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు
- చెల్లాపూర్‌లో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన గ్రామ కమిటీనీ సన్మానిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13): కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకువెళ్లాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ లో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా దానగళ్ళ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా నీరటి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రయ్య, ఎల్లయ్య, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా
# పాఠశాలలకు రెండు రోజులు సెలవు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 13)**: భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా పాఠశాలలకు రెండు రోజులు సెలవు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు, రేపు అన్ని పాఠశాలలకు సెలవు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకు రాకూడదని పేర్కొన్నారు. అన్ని శాఖ అధికారులు ప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కోటపల్లి ప్రాజెక్టులోకి భారీగ చేరుతున్న వరద నీరు

– త్వరలో 24 ఫీట్ల నీరు చేరవచ్చని రైతుల అంచన



కోటపల్లి ప్రాజెక్టు (ఫైల్ ఫోటో)

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 13)**:

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తల మాణిక్యమైన కోటపల్లి ప్రాజెక్టులోకి భారీ వరద నీరు చేరడంతో త్వరలో 24 ఫీట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులోకి పూర్తి స్థాయి నీరు చేరుతుందని రైతులు అంటున్నారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు బుదవారం నాటికి మధ్యాహ్నం సుమారు 22ఫీట్ల నీరు చేరిందని, సాయంత్రం నుండి రాత్రి వరకు కురుస్తున్న భారీ వర్షాలకు 24 ఫీట్ల సామర్థం పూర్తి అవుతుందని వివిధ గ్రామాల రైతులు అంటున్నారు.ప్రాజెక్టులో నీరు చేరడంతో రైతులు ఆనందంతో ఉన్నారు.